క. శ్రీయును గీర్తియు నధికో
పాయంబునఁ గలుగఁ బుణ్యపరులగు దీనం
జేయంగఁబడెడు నీకృతి
పాయక జదివినను బ్రాయఁ బాశముఁగొన్నన్. 1

ఉ. దేవసమానుఁడైన సహదేవుఁడు గోవులకుఁ హితంబుగా
పావనమైన వైద్యము శుభస్థితిఁ జెప్పెను; దానికిఁ మహా
దేవు వరప్రసాదమున తెన్గున జెప్పఁదొడంగితిఁ వడిం
గావున సత్కవీంద్రులుఁడ నఖండచరిత్రులుఁడ నారనార్యుఁడ.

తాత్ప:—దేవతలతో సమానుఁడైన సహదేవుఁడు గోవులు మొదలైన పశువులకు శ్రేయస్సు గలుగునట్లు వానికవసరమగు వైద్యమును శాస్త్రముగా రచించి యున్నాఁడు. దానిని పరమేశ్వరకృపచేత, నారన యను పేరుగల కవీంద్రుఁడనైన నేను తెలుగునకు భాషాంతరీకరించు చున్నాను.

క. దేవతలు మర్త్యమున మను
జావళిఁ బుట్టించి వారి కమృతము గురియం
గా వేడి సురభి కమరులు
గోవుల బుట్టించినట్టి గోధనమునకున్. 3

క. భావించి యమరనిష్టము *
గావించఁగ బుణ్యమగును కలియుగమందున్

దూడకొలఁ కరచి పాలు పితుకనిచ్చును.

—♦ ఆవు చేపుటకు చికిత్స ♦—

క. అడ్డసరపాకు మలిమిడి
గడ్డయుఁ గల్లువ్వ జీలకర్ర సుగంధిన్
పడ్డకుఁ బోయఁగ నేపున
అడ్డెడు పులిచల్లతోడ నదె దిని చేవున్. 98.

తా॥ అడ్డసరపాకు, మలిమిడిగడ్డ, సైంధవలవణము, సుగంధినూనె అడ్డెడుచల్లతో బెట్టినయెడల ఆవు బాగుగా చేపును.

—♦ చూలునిలువనిచో చికిత్స ♦—

ఆ. ఫలముగానిగొడ్డు ఫలమీయు బావర
పండురసము పచ్చిపాలతోడఁ
బెట్టినపుడు కలయఁబెట్టి మేకలనెయ్యి
బెట్ట నిల్చు చూలు నెట్టెపసికి. 99

తాత్ప:—చూలు నిలువని పశువులకు పావరపండు రసము, పచ్చిపాలు మేకనేతితోఁ గలిపి యిచ్చినచో చూలునిలుచును.

—♦ దూడను మఱగనిదానికి ♦—

ఆ. ఈని పెయ్య నర్మిలింపఁగ లేగనుఁ
గుడువనీక దూడ పొడిచెన్ని
గోవులకును కొండగోగు రసంబును
నోడలఁ బూయ క్రేపుఁ గుడువనిచ్చు. 100

తాత్ప:ఈని దూడపై ప్రీతిలేక పాలీయక పొడుచునట్టి పశువు శరీరమునకు కొండగోగులరసము రాచినయెడల తప్పక పాలిచ్చును.

ఆ. నిగడనాగరసము నీరును బెట్టినఁ
నెల్లపాము విషము లెల్ల మాను
భూతభయము విడిచిపోవును బసికిని
కాటు కమరఁ బెట్ట కన్నులకును. 129

తాత్ప|—నాగముషిణిరసము నీరును యిచ్చినచో అన్నిపాముల తాలూకు అన్నిరకముల విషములును హరించును, అది కాటుక పెట్టినచో భూతభయము పారిపోవును.

—◆ వే రొ క వి ధ ము ◆—

క. వడికీటకంబు మూర్కొనఁ
గడువుబ్బును రేలవేరు గంధము కలితో
నడరఁగ నూరుచు నడ్డెదు
కడువున కిడినంత విషము గ్రక్కున మానున్. 130

తాత్ప:—పురుగూడిన పశువునకు కడు వుబ్బరించును. ఇందుకు రేలవేరు గంధముతీసి కలితోనూరి అడ్డెదు కడువున కిచ్చినచో విషము నివారించును.

చ. ఒడల భుజంగదంతముల నొవ్వఁగ నాటిన దానిమాన్పగా
వడి గనుమూఁగ మూత్రమును వారిధినౌ లవణంబు తెలజి

